వనం నాగయ్య, కెరటం న్యూస్:

**నాజూకైన శరీరాకృతితో పాటు** బంగారు వర్ణంలో మెరిసిపోయే తెల్లటి చర్మ సౌందర్యం మీ సొంతం కావాలా..? హార్మోన్ల సమతుల్యత లేక అధిక బరువుతో అల్లాడిపోతున్నారా..? థైరాయిడ్ సమస్యతో బరువులేక నిస్సత్తువగా జీవితాన్ని భారంగా మోస్తున్నారా..? శరీరంలోని జీవ క్రియలు పట్టుతప్పాయా..? అరవై ఏండ్లలో ఇరవై ఏండ్ల వయసున్న వారి మాదిరిగా యాంటీ ఏజింగ్ కోసం కలలు కంటున్నారా..? అరుగుదల సమస్యతో ఆందోళన చెందుతున్నారా..? ఈ రకమైన ఐవీ థెరపీ లాంటి అధునాతన వైద్యం కోసం ఇక హైదరాబాద్, బెంగుళూరు, ముంబయ్ లాంటి నగరాలకు పరుగులు పెట్టి డబ్బు వృథా చేసుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇక వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు గాను ఖమ్మంలోని డా.కావ్య హాస్పిటల్స్‌లో సరికొత్తగా వెల్‌నెస్ క్లినిక్ ఏర్పాటు చేశారు. విజయదశమి రోజున నూతనంగా ఆరంభమైన ఐవీ థెరపీ సేవలు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు ఉపయోగపడేలా డా.కావ్య హాస్పిటల్‌లో ఈ రకమైన సేవలు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు డా.కావ్యచంద్ యాలముడి కెరటం న్యూస్ ప్రతినిధికి వెల్లడించారు. ప్రస్తుతం హైదరాబాద్‌కు మాత్రమే పరిమితమైన ఐవీ థెరపీ సేవలు ఖమ్మం నగరంలో తొలిసారిగా అందుబాటులోకి తీసుకొచ్చినట్టు **డా.కావ్యచంద్** తెలిపారు.



# ఖమ్మంలో సరికొత్త హాస్పిటల్
# డా.కావ్య
# వెల్‌నెస్ క్లినిక్



- అలసిపోయిన శరీరానికి తక్షణ రీచార్జ్..
- ఐవీ థెరపీ, యాంటీ ఏజింగ్, తెల్లటి చర్మం కోసం స్పెషల్ థెరపీ
- ఐవీ గ్లూటాథియోన్‌కు ప్రత్యేకం..
- నాజూకైన రూపం కోరుకునే అతివలకు ఇక్కడే చక్కని వైద్యం
- హార్మోన్ల సమతుల్యతకు మార్గం...

## తొలిసారిగా ఐవీ న్యూట్రిషన్ థెరపీ సేవలు..

హార్మోన్లు పాలీపెప్టైడ్‌తో నిర్మితమైన రసాయన వాహకాలు. ఇవి శరీరంలో ఒక ప్రాంత కణ జాలం, అవయవాల నుండి ఉత్పత్తి అయి, వివిధ శరీర భాగాలకు రక్తం ద్వారా ప్రవహించి నిర్దిష్ట అవయవాన్ని ప్రభావితం చేసి జీవప్రక్రియల సమతుల్యతకు తోడ్పడుతాయి. ఈ హార్మోన్‌లు ఎండోక్రైన్, ఎక్సోక్రైన్ గ్రంథుల నుండి ఉత్పత్తి అవుతాయి. ఇవి మానవ శరీరంలో సూక్ష్మ మోతాదులో ఉత్పత్తి అయినప్పటికీ, వీటి ప్రభావం వలన శరీరంలోని వివిధ సాధారణ జీవనక్రియలైన జీర్ణక్రియ, శారీరక, మానసిక ఎదుగుదల, ప్రత్యుత్పత్తి, మానసిక సమతుల్యత, జీవక్రియలకు తోడ్పడతాయి. మానవుడిలో ఈ హార్మోన్‌లు అసమతుల్యతకు గురి అయినప్పుడు తీవ్రమైన దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడతారు. ఇలాంటి వారితో పాటు విటమిన్ల లోపాలతో శరీరంలోని జీవక్రియలు పట్టుతప్పిపోయి నిస్సత్తువగా, నిరాశగా, నీరసంగా ఉన్న వారికి సైతం డా.కావ్య హాస్పిటల్‌లో ఐవీ న్యూట్రిషన్ థెరపీ ద్వారా శరీరానికి తక్షణ రీచార్జ్‌లా పనిచేసేలా ఈ రకమైన థెరపీ పనిచేస్తుందని డా.కావ్య తెలిపారు.



## వివిధ హార్మోన్ల అసమతుల్యతకు ఇక చెక్..

ఐవీ న్యూట్రిషన్ థెరపీ ద్వారా అరుగుదల లేక అవస్థలు పడుతున్న వారికీ, చర్మ వ్యాధులు, చర్మం ముడతలు పడి అరవైలో ఉన్న వారు ఇరవైలో ఉన్నట్టు వయసును తగ్గించేలా యాంటీ ఏజింగ్, రోగనిరోధక శక్తి లేక పదే పదే జబ్బుల బారిన పడుతున్నవారికి తక్షణమే శరీరానికి శక్తినిచ్చేలా న్యూట్రిషన్ థెరపీ ద్వారా, వివిధ హార్మోన్ల అసమతుల్యతకు చెక్ పెట్టవచ్చని డా.కావ్యచంద్ వెల్లడించారు. ముఖ్యంగా థైరాయిడ్ హార్మోన్‌లు (టీ3, టీ4): ఇవి థైరాయిడ్ గ్రంథి నుండి ఉత్పత్తి అవుతాయి. కానీ, వీటి ప్రభావం 90శాతం మానవుడి జీవనక్రియలపై ఉంటుంది. వీటి అసమతుల్యత వలన హైపోథైరాయిడ్, హైపర్‌థైరాయిడ్, గాయిటర్ అనే దీర్ఘకాలిక జబ్బులు వస్తాయి. హైపోథైరాయిడ్‌తో బరువు పెరగడం, జుట్టు రాలడం, నీరసం, మతిమరుపు, ఋతుక్రమంలో సమస్యలు మొదలైన వాటికి దారితీస్తుందన్నారు. ఇలాంటి వారికి ఇదో చక్కని పరిష్కారం అన్నారు. స్త్రీలలో ఉండే హార్మోన్‌లు ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్, ప్రొలాక్టిన్, ఆక్సిటాసిన్ హార్మోన్‌లు స్త్రీలలో రజస్వల, ఋతుచక్రం, ద్వితీయ లైంగిక లక్షణాలు సంతానోత్పత్తి, ప్రసవంలో ఉపకరిస్తాయి. ఈ హార్మోన్‌లు అసమతుల్యతల వలన స్త్రీలలో ఋతుచక్ర సమస్యలు హిర్సుటిజం (అవాంఛిత రోమాలు), సంతానలేమి సమస్యలు వస్తాయి. స్త్రీలలో మెనోపాజ్, రజస్వల అయ్యే సమయంలో హార్మోన్‌ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. మెనోపాజ్‌లో హార్మోన్ హెచ్చుతగ్గుల వలన, మానసిక అశాంతి, నీరసం, కీళ్ళు, కండరాల నొప్పులు వస్తాయి. ఇలాంటి వారికి ఐవీ ద్వారా న్యూట్రిషన్ పోషకాలు అందించి మళ్లీ కొత్త జీవితాన్ని అందిస్తారని తెలిపారు. పురుషులలో ఉండే హార్మోన్‌లు టెస్టోస్టిరాన్: ఇది పురుషులలో ఉండే హార్మోన్. దీని అసమతుల్యతల వలన శీఘ్రస?లనం, అంగస్తంభన సమస్యలు, శుక్రకణ సమస్యలు, సంతానలేమి సమస్యలు వస్తాయనీ ఇలాంటి వారికి సైతం ఇక్కడ ఇమ్యూనిటీని పెంచడానికి, బూస్టర్ ను అందిస్తారని తెలిపారు. వీటితో పాటు విటమిన్ థెరపీ, యాంటీ ఏజింగ్, వెయిట్ లాస్, స్కిన్ డ్రై, యాంటి ఆక్సిడెంట్స్, ఐవీ గ్లూటా థయోన్ లాంటి న్యూట్రిషన్ సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

